వనితాజ్యోతి కథల పోటీలో సాదారణ ప్రచురణకు ఎన్నికైన కథ

# వృ త్తు కు త్రీ పి

— జి. శైలజా ప్రసాద్

ఉదయం ఎనిమిది గంటలవుతోంది. మార్చి నెల అయినా కాని ఆ సమయానికే ఎండ తీవ్రంగా వుంది. చేస్తున్న పనిని నిలిపి నుదిటిపై కారుతున్న చమటను తువ్వాలుతో తుడిచి, తువ్వాలును తిరిగి చెట్టు కొమ్మపై వేసాడు రెడ్డి నాయుడు.

రెడ్డి నాయుడు అరవై యేళ్ళ వయసువాడు. గుబురు మీసాలతో మనిషి భారీగా వుంటాడు. ఎన్నో కష్ట సుఖాలను చవి చూసిన అనుభవము ఆయన ముఖంలో దాగి వుంది. ఇంటి వద్ద పొయ్యి లోనికి కట్టెలు లేవంటే పనికి రాని చెట్లను, ఎండిన కొమ్మలను నరుకుతున్నాడు.

'దండాలండీ బాబయ్యా! అప్పుడే పనిలోకి దిగేసారా. నేను వచ్చే వరకు వుండాలిసింది. అయినా ఈ వయసులో మీరు పని చేయడం ఏమిటి. హాయిగా తిని దర్జాగా కూర్చోక'' అని మరో కత్తి తీసుకొని ఎండిన కొమ్మలనువరకడం ప్రారంభించాడు అప్పుడే అక్కడికి వచ్చిన నారిగాడు అనే నారాయణ.

''ఏరా నిన్న రాలేదు. నిన్న వచ్చి వుంటే కట్టెలను ఇల్లు చేర్పించే వాళ్ళం గదా, మొన్న మనం ప్రోగు చేసిన కట్టెలలో కొన్ని ఈ రోజు ఉదయానికల్లా లేవు'' అన్నాడు రెడ్డి నాయుడు.

కొమ్మను నకరడం ఆపి నారిగాడు, ''నేను అప్పుడే చెప్పినాను గదా బాబయ్యాకట్టెలన్నిటిని తీసుకెళ్ళి బావివద్ద రూము ప్రక్కనేవేదామంటే మీరేమో ఇక్కడే వుండని బండి కెక్కించి ఇటు నుంచే ఇల్లు చేరుతామంటరి. అయినా ఈ రోజుల్లో చాలామంది ఎదుటోడి సొత్తు కోసం ఆశ పడేశాళ్ళే. కష్టం ఒకడిది సుఖం మరొకడిది-'' అన్నాడు.

క్రింద పడిన కొమ్మలను చెలిగి, ఒకొక్కదానిని మూడు నాలుగు ముక్కలుగా కత్తిరించి కట్టెల కుప్పలో వేసాడు నారిగాడు.

''నా కొడుకు తెలుసుకదా బాబయ్యా నరసింహంగాడు. లేకలేక కదిరి నరసింహ స్వామి దయవలన పుట్టినబిడ్డడని ముద్దుగా పెంచామా. చదవేస్తే బాగా చదివి మమ్మల్ని వుద్దరిస్తాడును కున్నామా. వాడేమో పదో తరగతి గట్టెక్క లేక చదువుకు పంగనామం పెట్టాడు. ఇటు పని లోకి కూడా ఒదగలేదు. ఏదో వున్నదే కాస్త తిని పడి వుంటాడు అంటే అదీ లేదు. మా యింటా వంటా లేని అలవాట్లు వాడికి ఒంట బట్టాయి'' చేస్తున్న పనిని ఆపకుండా చెప్పుకు పోతున్నాడు నారిగాడు.

''పెళ్ళి చేస్తే దారికొస్తాడని వాడికి పెళ్ళి చేసామా మా ఖర్మ కొద్ది వచ్చిన కోడలు పిల్ల కూడా మాకు భారం అయినది. మా యింటిది వండి పెడితే వేళకు తిని యిరుగు పొరుగు యిండ్లలో, వీధుల్లో ముద్దులు చేస్తుంటాది. ఒక్కడు పని చేయడం, నలుగురు తినడం అంటే అయ్యేపనా. ఈ వయస్సులో మా ఇంటి ఆడది కూడా కూలి పనికి పోతావుంది బాబయ్యా. ఏం బతుకులో ఏమో చస్తేనన్నా బాగుండు'' అన్నాడు.

''అంతేలేరా ఒక్కడేకొడుకని మనం ముద్దు చేస్తాము వాళ్ళేమో అటు చదువుకోక ఇటు ఏ పని నేర్చుకోక చివరకు మన మెడలకు గుది బండలవుతారు. వీళ్ళకన్నా ఆడపిల్లలే నయంరా. పెళ్ళి చేసి అత్త వారింటికి పంపిన తల్లి, తండ్రి అంటే అభిమానమైనా చూపిస్తారు వాళ్ళు'' అన్నాడు రెడ్డి నాయుడు.

రెడ్డి నాయుడు కర్రతో ముళ్ళ కంపలను పక్కకు తోస్తూ ముందుకెళ్ళాడు. అక్కడో ఎండిన కానుగ చెట్టు వుంటే దాన్ని మొదలుకు నరకాలని కత్తి ఎత్తాడు. కానుగ చెట్టు మొదట్లో చిన్న మర్రి మొలక కనిపించింది రెడ్డినాయుడికి.

''ఒరే నారిగా, ఇక్కడో మర్రి మొలక వుందిరా. దీన్ని తీసి అదిగో ఆ గడ్డపై నాటరా. ఇది ఇక్కడే పెరిగితే దీని నీడ కయ్యపై పడి పంట సరిగ్గా పండదు'' అన్నాడు.

''మర్రి మొలకా బాబయ్యా దాన్ని తీసి నాటమంటారా. బలేవారండి మీరు మర్రి మొలకను నాటితే అది పెరిగి పెద్దయి, దానిలో పుట్టెడు పాలు పడే నాటికి నాటిన వాడు చస్తాడని మీకు తెలీదా దాన్ని అలాగే వదలి పెట్టండి లేదా లాగి పడేయండి నేను మాత్రం దాన్ని తీసి నాటనయ్యా'' అని బదులిచ్చాడు నారిగాడు.

''ఇందాకే గదరా ఏమి బ్రతుకులో ఏమో చస్తే బాగుండు అన్నావు. మరి ఈ మొలకను తీసి నాటమంటేనే ఇప్పుడు చచ్చిపోయే వాడిలా మాట్లాడుతున్నావు అయినా అలా అంటారే

## హాలీవుడ్ తార ఎలిజిబెత్ టైలర్ కోలుకొంటోంది



లాస్ యాంజిలస్: ప్రముఖ హాలీవుడ్ తార 58 సంవత్సరాల ఎలిజిబెత్ టైలర్ న్యుమోనియా వ్యాధి తీవ్రం కాగా లాస్ ఏంజిల్స్‌లోని సెయింట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. ఆమె పరిస్థితి ప్రమాదకరంగా వున్నప్పటికీ నెమ్మదిగా కోలుకుంటున్నట్టు ఊపిరి తిత్తుల స్పెషలిస్టు డాక్టర్ బెర్నార్డ్ వెయిన్‌ట్రాబ్ అన్నారు. ఎలిజిబెత్ టైలర్‌కు కాన్సర్ లేదా ఎయిడ్స్ వ్యాధి కాదని, వైరల్ న్యుమోనియా మాత్రమేనని చెప్పారు.

గాని అందులో నిజం లేదురా. నిజం అనుకున్నా మనం నాటింది బ్రతకాలి బ్రతికి పెద్దది కావాలి. ఇదంతా జరగడానికి చాలా కాలం పడుతుంది. ఈ యాభై ఏళ్ళ వయస్సులో కూడా నీకు ఎంత తీపిరా బ్రతుకు మీద నీకు దీనిని నాటడానికి అంత భయమయితే నిన్ను ఇబ్బంది పెట్టను నేనే నాటతాలే అన్నాడు రెడ్డి నాయుడు.

రెడ్డి నాయుడు అసలు పనిని వదిలి పెట్టి కొంత మట్టితో కూడా మర్రి మొలకను జాగ్రత్తగా బయటకు తీసి మరోచోట నాటాడు.

"ఇందాకా నేను ఏదో మాట వరసకన్నా గాని బాబయ్య అంత మాత్రానికే చస్తామా. ఎప్పటికయినా కొడుకు కోడలు మారకపోతారా మమ్మల్ని సుఖపెట్టలేక పోతారా అనే ఆశే బ్రతికిస్తుంది. అంతేకాని చచ్చి సాధించేదే ముందయ్యా" అంటున్న నారిగాడి మాటల కడ్డు పడుతూ, "ఇప్పుడే నడిగానురా నిన్ను నిన్ను నువ్వు సమర్థించుకుంటున్నావు. ఆ మాత్రం బ్రతుకు మీద మమకారం వుండడం ఎవరికయినా సహజమే కదా!" అన్నారు రెడ్డి నాయుడు.

ఆ రోజు సాయంత్రం వరకు పని చేసారిద్దరు. మసక చీకటి పడేసరికి బండికి కట్టెలెక్కించి ఇల్లు చేర్చారు.

ఆ మరుసటి రోజు రెడ్డి నాయుడు వరి పైరుకు నీళ్ళు పెట్టి బావివద్ద నిలబడి వుంటే కరణం వచ్చాడు అక్కడికి.

"నాయుడుగారు ఈ విషయం విన్నారా ఆ నారిగాడు వున్నాడే అదేనండి మన నారాయణ. వాడు రాత్రి గొడ్డ చావిడిలో దూలానికి వురేసుకుని చనిపోయాడట" అన్నాడు.

రెడ్డి నాయుడు వులికి పడ్డాడు. ఆ విషయం నమ్మలేనట్టు ముఖం పెట్టి కరణం వైపు చూశాడు.

అవునండి నారిగాడు రాత్రి వురేసుకుని చనిపోయాడు. గొడవంతా వాడి కొడుకు నరసింహంతోనే. నిన్న వాడి కొడుకు బ్యాంకు వాళ్ళు కొని ఇచ్చిన ఆవును తెగనమ్మి పట్నం పోయి బాగా పొద్దుపోయాక తాగి ఇంటికి వచ్చాడట. అప్పటివరకు నారిగాడు భార్య అన్నం తినకుండా కంచంలో అన్నం పెట్టి కొడుకు కోసం ఎదురు చూస్తూ కుచుందట. ఆమెకు తోడు నారిగాడు కూడా మేల్కొని వున్నాడు. ఆ స్థితిలో కొడుకు ఇంటికి రావడం, చేసిన అప్పులు చాలక బ్యాంకులోను తీసుకొని కొన్న ఆవును అమ్మేసాడు అనే కోపంవలన కొడుకును దండించాడట. అందుకు వాడు నా యిష్టం నువ్వెవడు అడగడానికంటూ కంచాన్ని ఒక తన్ను తన్నాడట. కంచంలోని అన్నం ఎగిరి యిల్లంతా పడింది. ఏందిరా అట్లా పని చేస్తావు అని కొడుకును పట్టిలాగే సరికి నారిగాడిని కొట్టాడట. అడ్డంరాబోయిన నారిగాడి భార్యను ఒక త్రోపు తోసాడట. ఇంత జరుగుతున్నా నిద్ర పోతున్న కోడలు లేచి చోద్యం చూస్తూ కూర్చుందట. ఆ గొడవకు చుట్టుపక్కల వాళ్ళు వెళ్ళి ఏదో సర్ది పుచ్చి వెళ్ళారు. అంతా సర్దుమనిగాక నారిగాడు గొడ్ల చావిడిలోని దూలానికి వురేసుకొని చనిపోయాడు ఇదండి జరిగింది అని తన సహజ ధోరణిలో వివరించాడు కరణం.

"చస్తామని మాట వరసకు అంటేనే చస్తామా బాబయ్య చచ్చి సాధించేది ఏముంది నేను మాత్రం ఆ మర్రి మొలకను నాటనండి అంటున్న" నారిగాడు కళ్ళ ముందు కనిపించాడు రెడ్డి నాయుడికి.

నిజమే నారిగాడికి బ్రతుకంటే ఎంతో మమకారం. కొడుకు ఎన్ని విధాల వేడినా గాని చనిపోవాలనే కోరికను దరి చేరనీయలేదు. ముద్దుగా పెంచిన కొడుకు ఎదురు తిరిగి ఆ కొడుకు చేతనే దెబ్బలు తింటే ఆ కన్న తండ్రి పడే బాధ అనుభవానికి వస్తే గాని తెలీదు. ఆ సంఘటనతో వాడు ఎంతగా మదనపడి వుంటాడో చనిపోక ముందు వాడు ఎంతగా గిలగిల లాడి వుంటాడో వాడైతే ధైర్యం చేయగలిగాడు గాని మరి తను. తనకు నారిగాడు లాగానే ఒక్కడే కొడుకు అల్లారు ముద్దుగా పెంచిన వాడు చెడు సావాసాలకు అలవాటుపడి అన్ని అలవాట్లను అలవరచుకున్నాడు. తనకు తెలిసిన వారి దగ్గరే గాక వూరి బ్యాంకులో కూడా నాలుగయిదు లోన్లు తీసుకున్నాడు. ఒక్కడికే బ్యాంకు వాళ్ళు అన్ని లోన్లు యిచ్చింది చాలక ఇప్పుడా మొత్తాన్ని తనను కట్టమని ఒత్తిడి చేస్తున్నారు. ఒక రోజు కొడుకుని తను కొంత తీవ్రంగా మందలించినందుకే తనపై చేయెత్తాడు. అంత మాత్రానికే తను ఎంతగా దుఃఖించాడనో చనిపోయి పైలోకాన వున్న భార్య కడకు పోదామనుకున్నాడు కాని దీనమయిన కోడలు మొఖం, కొడుకు బిడ్డలు జ్ఞాపకం వచ్చి తన ఆలోచనలకు అడ్డు వేసాడు.

"ఏంటండీ నాయుడుగారు అలా శూన్యంలోకి చూస్తూ నిలబడిపోయారు నేను నారిగాడిని చూడడానికి వెడుతున్నాను మీరు వస్తారా" అంటున్న కరణం మాటలకు ఈ లోకంలోకి వచ్చాడు రెడ్డి నాయుడు.



తువ్వాలుతో కళ్ళ తడిని కరణానికి తెలియకుండా తుడుచుకుని "పదవయ్యా నేను వస్తాను" అని అడుగేసాడు.